# జాతకం

**శుక్ర–చంద్రుల కలయిక:** చంద్ర శుక్రులు సప్తమ భావమందుండి వానిలో ఒక గ్రహం ఉచ్ఛస్థితిలో ఉంటే చెడు పరిణామాలకు దారితీస్తుంది. కలతలు, కుట్రలకు దారితీస్తుంది. పురుష జాతకంలో ఇటువంటి కలయిక తప్పనిసరిగా ఎక్కువ వైవాహిక జీవితాలకు దారితీయును. స్త్రీ జాతకంలో ఇటువంటి కలయిక ఉంటే పునర్భూయోగ లేదా సపత్నియోగ అంటారు. పురుష జాతంలో ఇటువంటి కలయిక సప్తమ స్థానంలో కాక మరో చోట ఉన్నప్పటికీ వైవాహిక జీవితాన్ని పాడుచేస్తుంది.

## వివాహ జీవితం - గ్రహాల దుష్ప్రభావం

స్త్రీపురుష జాతకంలో తుల, వృషభ, కర్కాటక సవాంశలలో శుక్రచంద్రులతో పాటు సప్తమాధిపతి, శని లేదా రాహువు ఉన్నట్లయితే మృగతృష్ణ, కామవాంఛ కలిగివుంటారు. అటువంటి కలయిక గురుదృష్టి కలిగినచో జాతకుడు తనకంటే ఎక్కువ హోదా కలిగిన లేదా ఎక్కువ జాతి స్త్రీతో అక్రమ సంబంధాన్ని కలిగివుంటాడు. కుజ దృష్టి కలిగివున్నా లేదా శని నీచస్థానంలో ఉన్నా తక్కువ జాతి స్త్రీతో బలవంతముపై లేదా కష్టాలలో గానీ, అక్రమ సంబంధం కలిగివుంటాడు.

మిథునరాశిలోగానీ, మిథున సవాంశలో ఉన్న శుక్రుడు రెండవ వివాహం కానీ లేదా వివాహితునితో వివాహం, ద్వితీయ వివాహం లేదా విడాకుల పొందినవారితో వివాహం చేయిస్తుంది. స్త్రీ జాత కంలో ఇటువంటి స్థితి ఉంటే జాతకుని నీతిమాలిన వానిగా చేస్తుంది. జాతకురాలు శని, బుధ, కుజ త్రింశాంశకు చెందినది అయివున్నట్లయితే, శుక్రుడు కర్కాటక రాశిలోగానీ, అంశంలోగానీ ఉంటే వైవాహిక జీవితాన్ని ఆటంకపరుస్తుంది. జాతకుని ప్రత్యేక గుణాల వలన లేదా భావాల వలన సింహరాశి సప్తమస్థానమై ఉండి, అందులో శుక్రుడు ఉన్నట్లయితే వైవాహిక జీవితాన్ని పాడుచేస్తుంది.

ద్వాదశి భావంలో శుక్రుడు వివాహేతర సంబంధం కలుగజేయును. కానీ, శుక్రుడు ఒక్కడు ఈ పరిస్థితిని కలుగజేయడు.

**సప్తమాధిపతి:** స్త్రీ జాతకంలో 'భాగ్యస్థానం'లో బలహీనమైన సప్తమాధిపతి ఉన్నట్లయితే వివాహానికి ముందు, తరువాత ఆటంకాలు కలుగుతాయి.

విడాకులు లేదా న్యాయరీ త్యా విడిపోవుట, నిశ్చితార్థము రద్దు, ఆఖరు క్షణంలో పెళ్ళి కుమారుని మార్పు వంటి ఆటంకాలు ఎదురవుతాయి. లగ్నంలో శని లేదా సప్తమ స్థానంలో పాపకర్తరి యోగమం దున్న లేదా సప్తమ స్థానం పాపకర్తరి యోగం వలన చూడ బడుతున్న సంప్రదాయక విరుద్ధమైన లేదా బలవంతపు వివాహం కానీ, అవసరార్థం వలన వివాహం జరుగును. మతాంతర వివాహాలు శని, కేతు, శుక్రుల కలయిక వలన జరుగును.

**విద్యకు అనుకూలమైన గ్రహస్థితులు...**

1. బుధుడు వర్గోతము చెందుట.
2. పంచమ, నవమ స్థానాల్లో బుధుడు బలంగా ఉండుట.
3. పంచమ స్థానం శుభస్థానంపై ఉండుట లేదా శుభగ్రహాలు కలిగివుండుట లేదా శుభ గ్రహాల దృష్టి కలిగివుండుట.
4. పంచమాధిపతి దశమస్థానంలో గాని, ఏఆకదశ స్థానంలో గానీ ఉండుట.
5. గురుడు చంద్రునకు ముందు, కుజుడు బుధునకు కోణమందు ఉండుట.
6. 14, 7, 10 కేంద్రస్థానంలో బుధుడు ఉండుట.
7. బుధుడు గురుని శుభదృష్టి కలిగి ఉండుట.
8. బుధుడు శనిచే అనుకూలంగా ప్రభావం చేయబడుట.
9. లగ్నాధిపతి బలంగా ఉండుట. అనగా స్వస్థానంలో గానీ, ఉచ్ఛస్థానంలో గానీ ఉండుట. పంచమస్థానమును ప్రభావితం చేయట.
10. బుధుడు శుక్రుని యొక్క శుభదృష్టి కలిగియుండుట.
11. బుధ, చంద్రుల కలయిక.
12. కర్కాటక లగ్న జాతకులకు తులయందు బుధుడుండి గరుదృష్టి కలిగియుండుట.
13. పంచమాధిపతి కేంద్రస్థానంలో ఉండి శుభ గ్రహంతో కూడి లేదా దృష్టి ఉండుట.

### పాఠకులకు గమనిక

ప్రియమైన సూర్య పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అసంఖ్యాకంగా ఉత్తరాలకు సమాధానాలు ఈ వారం నుంచి ఇస్తున్నామని చెప్పటానికి సంతోషిస్తున్నాం. అయితే ఒక చిన్న మనవి...

పాఠకులు ఒకే ఒక ప్రశ్న పంపాలి. అలాకాకుండా కొంతమంది ఒకే కార్డులో దాదాపు పది ప్రశ్నలు పంపుతున్నారు. పత్రికాముఖంగా అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం కుదరదు. అలాగే ఫోన్‌లో జాతకం చెప్పలేమని మరోసారి తెలియజేస్తున్నాం. జాతకం మొత్తం పత్రికాముఖంగా కానీ, ఫోన్‌లో కానీ చెప్పడం కుదరదని గమనించాలి. పూర్తి జాతకం కావాలంటే అపాయింట్‌మెంట్ ద్వారా సంప్రదించండి. కేవలం అపాయింట్‌మెంట్ కోసమే ఫోన్ నెంబర్ అని గుర్తుంచుకోవాల్సిందిగా మనవి. కొంతమంది పాఠకులు కూపన్‌లో పూర్తి వివరాలు పంపడం లేదు (ఉదా: పుట్టిన సమయం). అలాంటి కూపన్లు పరిశీలించబడవు.

### ప్రశ్నలు – సమాధానాలు

నా పుట్టిన తేదీ 11.9.88, మధ్యాహ్నం 12.50. నేను టీటీఐ (ఈఎల్) డిగ్రీ, బీఏ పూర్తిచేశాను. నాకు గవర్నమెంట్ ఉద్యోగ యోగం ఉన్నదా? ఏ రంగంలో స్థిరపడతాను?

– మోహన్‌రావు, కోరుపల్లి

మీది వృశ్చిక లగ్నం, ధనుస్సు రాశి మీకు 2011 నవంబర్ తరువాత బానే ఉంది.

ఈలోగా కెంపు, పుష్యరాగం కలిపి (దాదాపు 2 సెంట్స్) కుడిచేతి ఉంగరం వేలికి ధరించండి.

వాయువ్యం పనికిరాదు, గవర్నమెంట్ అవకాశం తక్కువ ప్రైవేట్‌గానే వృత్తి ఉంటుంది. ■

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................

పుట్టిన తేదీ : ..............................

పుట్టిన సమయం : ........................

పుట్టిన వూరు (మండలం) : ..............

ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22,
రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్–33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

## రాశిఫలం

**27-1-2013 నుండి 2-2-2013**



**మేషం:** అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం

(చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ)

విదేశీ అవకాశం వస్తుంది. అవివాహితులకు వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. తండ్రి నుండి సహాయం లభిస్తుంది. ఆధ్యాత్మిక ప్రసంగాలలో పాల్గొంటారు. పండితులను సత్కరిస్తారు.



**వృషభం:** కృత్తిక 2, 3, 5 పా॥ రోహిణి 4వ పా॥ మృగశిర 1, 2 పా॥

(ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)

ప్రభుత్వ ఉద్యోగులకు స్థానచలనం కలుగుతుంది. స్త్రీ ఉద్యోగులు సహకరిస్తారు. అజీర్ణ సంబంధ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. విదేశీ ప్రయత్నాలు కలసి వస్తాయి. నమ్మినవారి చేతిలో మోసపోయే అవకాశం ఉంది.



**మిథునం:** మృగశిర 3, 4 పా॥ అర్ధ. పునర్వసు 1, 2, 3 పా॥

(కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)

వృత్తి ఉద్యోగాలలో ఆకస్మిక అభివృద్ధి ఉంటుంది. వివిధ మార్గాల ద్వారా ధనం అందుతుంది. విద్యావంతులకు, మేధావులకు తగిన గుర్తింపు వస్తుంది. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ సంతానంలో ఒకరిని ఉన్నతవిద్య కొరకు దూర ప్రాంతం పంపే ప్రయత్నాలు చేస్తారు.



**కర్కాటకం:** పునర్వసు 4 పా॥ పుష్యమి. అశ్లేష

(హీ, హూ, హే, హొూ, డా, డీ, డూ, డే, డో)

ప్రయాణాల వలన ధనం, కాలం నష్టమగును. దూర ప్రాంతాలలో నివసించవలసి వచ్చును. భూమికి సంబంధించిన వ్యవహారాలలో లాభం ఆకస్మిక ప్రమాదాలు జరుగవచ్చును. ఋణ ప్రయత్నాలు ఫలించిన శుభకార్యాలలో పాల్గొంటారు.



**సింహం:** మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥

(మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)

పుణక్షేత్రాలు సందర్శిస్తారు. ఋణాల నుండి విముక్తి లభిస్తుంది. తల్లిదండ్రుల కోరిక మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. సద్గురువులను కలుసుకుంటారు. ఆశ్రమాలకు సహాయం చేస్తారు.



**కన్య:** ఉత్తర 2, 3, 4 పా॥, హస్త చిత్త 1, 2 పా॥,

(టో, పా, పీ, పూ, షా, ణా, ఢా, పే, పో)

ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవలసి వస్తుంది. గర్భవతిగా ఉన్న స్త్రీలు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. చెడువార్తలు వినవలసి వస్తుంది. జీవిత భాగస్వామికి గుర్తింపు వస్తుంది. చర్మసంబంధ వ్యాధులు బాధిస్తాయి.



**తుల:** చిత్త 3, 4 పా॥ స్వాతి, విశాఖ 1, 2, 3 పా॥

(రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)

ఉద్యోగులపై పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. కళాకారులు తమ నైపుణ్యాన్ని పెంచుకుంటారు. విద్యార్థులు అదనపు కోర్సులు నేర్చుకుంటారు. స్త్రీలు ప్రేమ పేరుతో మోసపోయే అవకాశం ఉంది.



**వృశ్చికం:** విశాఖ 4 పా॥, అనురాధ, జ్యేష్ఠ

(తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)

అధికారంలో ఉన్న స్త్రీలు సహాయపడతారు. కోర్టు సమస్యలు పరిష్కారమగును. బంధువుల వివాహానికి ఆర్థిక సహాయం చేయాల్సి వస్తుంది. విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు నెరవేరును.



**ధనుస్సు:** మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ 1 పా॥

(యే, యో, బా, బీ, భూ, ధా, భా, ఢా, బే)

అక్రమ ఆదాయం లభిస్తుంది. ప్రేమికుల మధ్య ఎడబాటు వస్తుంది. విద్యావంతురాలైన స్త్రీతో పరిచయం అవుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం వస్తుంది. విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తారు.



**మకరం:** ఉత్తరాషాడ 2, 3, 4 పా॥, శ్రవణం, ధనిష్ట 1, 2 పా॥

(బో, జా, జీ, జూ, జో, ఖా, గా, గీ)

కుటుంబంలో ఒకరికి మంచి ఉద్యోగం వస్తుంది. వివాహ సంబంధాలు నిశ్చయం అగును. స్థిరాస్థులపై ఆదాయం లభిస్తుంది. భార్యాభర్తల మధ్య ఉన్న విబేధాలు తొలగిపోతాయి. విద్యార్థులకు స్కార్‌షిప్‌లు వస్తాయి.



**కుంభం:** ధనిష్ట 3, 4 పా॥ శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥

(గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)

విందు వినోదాలకు ఎక్కువ ధనం ఖర్చు చేయాల్సి వస్తుంది. విద్యార్థులు ఆశించిన ఫలితాలు పొందుతారు. నిరుద్యోగులకు దూరప్రాంతంలో ఉద్యోగం లభిస్తుంది. ఆర్థిక సమస్యలు ఎక్కువ అగును.



**మీనం:** పూర్వాభాద్ర 4 పా॥, ఉత్తరాభాద్ర, రేవతి

(దీ, దూ, శ్యాం, ఝా, ధా, దే, దో, చా, చీ)

అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడును. వివాహాది శుభకార్యాల వంటివి వాయిదా పడును. ఆకస్మిక సంఘటనల వలన అనుకున్న పనులు వాయిదాపడును. వ్యాపారస్తులకు ఆదాయం తగ్గుతుంది. ఆధ్యాత్మిక గురువు సలహాలు తీసుకుంటారు.